
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన

# అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శనివారం 3 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతి

- రాజధాని పునఃప్రారంభ పనుల కార్యక్రమం విజయవంతం
- ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు
- అన్ని ప్రాంతాల సమగ్ర అభివద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం
- ప్రజల సహకారంతో, కేంద్ర మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సష్టించేలా



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పున: ప్రారంభమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రజల సహకారంతో, కేంద్ర ప్రభుత్వ - మిగతా3లో



## రేషన్‌కార్డుదారులకు నో చింత

కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్

కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలు

ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం

బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియ

## చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?



- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదు
- కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు
- మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?


**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

ఏపీలో రైతుల ఆందోళనలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? అని ప్రశ్నించారు. జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. 'చంద్రబాబు.. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, - మిగతా3లో

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన



- అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారు
- రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారు
- మంత్రి పార్థసారథి



## బీ కేర్‌ఫుల్

- పలు రాష్ట్రాల్లో పిడుగుల వాన
- భారత వాతావరణ కేంద్రం హెచ్చరిక
- ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉంది







# ఆర్డిటీ కోసం ఐక్య ఉద్యమం






- ఆర్డిటి సేవలు కొనసాగించాలి...
- వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలి
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
- ఆర్ డి టి పరిరక్షణ ఫోరం

**అంకుశం ప్రతినిధి అనంతపురం మే 3....**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ డి టి సంస్థ ఎఫ్సీఆర్ ఏ ను పునరుద్ధరించి ఆర్డిటి సేవలు యధాతరంగా కొనసాగేలా తగిన చర్యలు తీసుకోవాలని మచ్చ రామ్లింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కోరారు అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆర్డిటి పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో సేవ్ ఆర్ డి టి ని రక్షించుకోవడం ఎలా అనే కార్యక్రమం పై ప్రజాసంఘాలు కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్లో - మిగతా2లో

# ఆర్డిటి కోసం ఐక్య ఉద్యమం












-మొదటిపేజీ తరువాయి

శనివారం రాజకీయాలకు అతీతంగా 50 సంఘాలకు పైగా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు ప్రజా సంఘాలు కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కలిసి ఏకతాటిపై ఆర్డిటిని పరిరక్షించుకోవాలని అనంతపురంను కాపాడుకోవాలని ఆర్డిటి పరిరక్షణ ఫోరం గా ఏర్పడ్డారు. ఈ మేరకు

సీనియర్ పాత్రికేయులు మచ్చ రామలింగారెడ్డి, అధ్యక్షత వహించారుసమన్వయకర్త సీనియర్ జర్నలిస్ట్ రవిచంద్ర వ్యవహరించారు సంఘాలన్ని కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూఆర్ టి టి సంస్థ జిల్లాలో స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు అనేక కుటుంబాల వారిని పిల్లలను పిల్లలకు ఉచిత విద్య వైద్యంను అందిస్తూ అలాగే పేద రైతుల కొరకు మహిళల కొరకు వికలాంగుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం ఆల్ డి టి వారి ఎఫ్ సి ఆర్ ఏ ను బ్లాక్ చేయడం వల్ల బారినపల్లి రాకుండా ఆగిపోయింది. అని మచ్చా అన్నారుఅంతేకాకుండా ఇక్కడ లోకల్గా కూడా ఎఫ్ సి ఆర్ ఏ కు సంబంధించిన అన్నీ ఒక కొలిక్కి వచ్చేవరకు ఆ సంస్థ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బును కూడా వాడుకోకుండా ఉపయోగించుకున్న కుండా బ్లాక్ చేయించారు. అని మచ్చ ఆవేదన వ్యక్తం చేశారుతద్వారా ఆర్టీసీ సంస్థల్లోని సైతం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడ్డారు. అందుకోసం ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ సంస్థను కాపాడుకోవడానికి ప్రజా సంఘాలన్నీ కలిసి కొన్ని తీర్మానాలు చేశారు. సోషల్ మీడియా వేదికగా గల్లి నుండి ఢిల్లీ దాకా చేరేలా ఆర్డిటి పరిరక్షణ అంశాన్ని వ్యక్త పరచడం, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి ఆర్ డి టి ని సంరక్షించే కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించేందుకు సమన్వయకర్తల రూపకల్పన, అనంతపురంలో భారీ ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా ర్యాలీ నిర్వహించడం వంటి తీర్మానాలను సమిష్టిగా నిర్ణయించడం జరిగింది. దాదాపుగా 54 సంఘాలు ప్రజా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.ఈ దినం నుండి దశలవారీగా తీర్మానాల ప్రకారం ఉద్యమాలు జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్లి పి ఎం కార్యాలయం ముందు కూడా ధర్నాలు నిర్వహించేందుకు వెనకాడే ప్రసక్తే లేదని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, సీనియర్ జర్నలిస్టు సందనం రవికుమార్, ఎమ్మార్పీఎస్ డాక్టర్ కేబి సామ్రాట్ మధు, ఏపీ రైతు సంఘం బి హెచ్ రాయుడు, ఐఎంఎం మహబూబ్ బాషా, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ సాకే హరి, ఆశ్రయ అనాథాశ్రయము కృష్ణారెడ్డి, లీగల్ కరెస్పాండెంట్ శ్రీహరి మూర్తి, భూమిపుత్ర దేవి, డెవలప్మెంట్ సొసైటీ పద్మజ, కె.వి.రామన్న, పి ఎస్ ఎఫ్ ఐ స్టేట్ సెక్రెటరీ అబ్దుల్ ఆలాం, లెక్చరర్ రహంతుల్లా, ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు, పిఎన్ఐవి అధ్యక్షులు టీ పి రామన్న, సామాజిక న్యాయ ఉద్యమ వేదిక దాసరి ఆదినారాయణ, వంకదార వెంకటకృష్ణ, ఏపీ కౌలు రైతు సంఘం బాల రంగయ్య, ఏఐఎల్ యు డిస్టిక్ ప్రెసిడెంట్ వీరా యాదవ్, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్ డా. ఎన్ రసూల్, రిటైర్డ్ టీచర్ జే రామన్న, జె వి వి ఎస్ తిరుపాలు, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కే అశోక్ నాయక్, బీసీ సంఘం హేమ సుందర్ రాజు, సమాజ క్రాంతి కెరటాలు ఎస్కే లెనిన్ బాబు, అంకుశం విజయరాజు, ప్రజాశక్తి మురళి, సిఐటియు రామాంజనేయులు, జై విజన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేసు, ఎన్జీవో సెక్రటరీ ఉమామహేశ్వరి, ఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి




**విజయవాడ :** ఏపీ దేవాదాయ శాఖను దేవుడే రక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భక్తి విశ్వాసాలను కాపాడాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధ్యాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సాగాల్సిన పాలనను ఇంఛార్జిలకు అప్పగించడం వెనుక మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.ఏపీ దేవాలయాల్లో వరుస ప్రమాదాల్లో భక్తులు ప్రాణాలు కోల్పవడానికి దేవాదాయ శాఖకు సరైన సారథి లేకపోవడమేననే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఇంఛార్జిలతో దేవాదాయ శాఖను నడిపించడమే సమస్యకు మూల కారణంగా కనిపిస్తోంది.దేవుడి దర్శనాలకు వచ్చిన భక్తులు ప్రమాదాల్లో మరణిస్తున్న ఏపీ దేవాదాయ శాఖలో మాత్రం చలనం రావడం లేదు. ప్రమాదాలపై విచారణ కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం మినహా దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు.సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో భక్తులు చనిపోవడం అందరిని కలిచి వేసింది. రాష్ట్రంలోని ఏ గ్రేడ్ దేవాలయాల్లో ఒకటైన సింహాచలం దేవస్థానానికి ఇప్పటి వరకు పూర్తి స?థాయి ఈవో లేరు. సింహాచలం దేవస్థానానికే కాదు ఏపీ దేవాదాయ శాఖకు కూడా పూర్తి స్థాయి కమిషనర్ లేరు.రాష్ట్రంలో అత్యంత కీలకమైన దేవస్థానాల్లో సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటి. ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్గా ఉన్న రామచంద్రమోహన్ కూడా గతంలో అక్కడ ఈవోగా పనిచేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీకాళహస్తి, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, సింహాచలం వంటి ఆలయాలకు దేవాదాయ శాఖలో సీనియర్లుగా ఉన్న అధికారులను ఈవోలుగా నియమిస్తారు.స్వతంత్ర సంస్థగా ఉన్న టీటీడీకి మాత్రమే ప్రస్తుతం ఐఏఎస్ అధికారి ఈవోగా ఉన్నారు. ఏడు ప్రధాన ఆలయాల్లో ద్వారకాతిరుమల, కనకదుర్గమ్మ ఆలయాలకు తప్ప సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు రెవెన్యూ అధికారులే ఈవోలుగా ఉన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలను దేవాదాయ శాఖ అధికారులు ఆదాయ వనరులుగా మార్చేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి.దేవాదాయ శాఖ కమిషనర్లుగా ఐఏఎస్ అధికారుల్ని నియమిస్తే అక్రమాలు సాగవనే ఉద్దేశంతోనే వారిని నియమించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.సింహాచలంలో వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతారని తొలుత జీవో విడుదల చేశారు. ప్రధాని పర్యటన, అమరావతి రాజధానిలో కార్యక్రమాల నేపథ్యంలో చివరి నిమిషంలో ముఖ్యమంత్రి సింహాచలం పర్యటన రద్దు అయ్యింది. ఆయన స్థానంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆనం సింహాచలం చందనోత్సవానికి హాజరు కాలేదుదేవాదాయ శాఖకు కమిషనర్ నియామకం విషయంలో కొందరు చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ శాఖకు మంత్రిగా ఆనం రాంనారాయణ రెడ్డి ఉన్నా, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ మంత్రి ఓఎస్డీ దేవాదాయ శాఖలో ఇంచార్జి కమిషనర్ నియామకంలో చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారులతో సాగాల్సిన పాలనా వ్యవహారాలు ఇంచార్జితో సాగడం వెనుక బడా నేతల స్కెచ్ ఉందనే ఆరోపణలున్నాయి.దేవాదాయ శాఖ పరిధిలో కోట్లాది రుపాయల ఆస్తులు, భూములు ఉంటాయి. వీటన్నింటి సంరక్షణ బాధ్యతలు కమిషనర్ చేతుల్లోనే ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భూములు వివాదాల్లో ఉన్నాయి. కోర్టు తీర్పులు ఉన్నా అన్యాక్రాంతమైన భూముల్ని స్వాధీనం చేసుకునే విషయంలో దేవాదాయ శాఖ చోద్యం చూస్తోంది.ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో దేవాదాయ భూముల అన్యాక్రాంతం అవుతున్న ఘటనలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఫిర్యాదులను పర్యవేక్షించే అధికారులు వాటిని పరిష్కరించకుండా అడ్డు పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దేవాదాయ శాఖలో ఇంచార్జిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత పలు వివాదాస్పద భూముల వ్యవహారాలు తెరపైకి వచ్చాయి. విజయవాడలో వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూములను కారుచౌకగా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అభ్యంతరం చెప్పడంతో ఆ ఫైల్ నిలిచిపోయింది. ఈ భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉందనే ఆరోపణలు ఉన్నాయి.విజయవాడ పటమటలో ఉన్న నల్లూరి వారి సత్రంకు చెందిన ఫంక్షన్ హాల్, వెంకటేశ్వర స్వామి ఆలయాలను స్వాధీనం చేసుకోవాలని ఏపీ హైకోర్టు 2022లో ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ అవి అమలు కాలేదు. ఈ వ్యవహారంలో అర్చకులు మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఎలాంటి వివాదం లేదని కలెక్టర్కు నివేదిక ఇచ్చారు. ట్రస్టీలతో కుమ్మక్కై దేవాదాయ శాఖ అధికారులు ఈ నివేదిక ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అర్చకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.విజయవాడ పటమటలో ఉన్న గోవిందరాజులు ఈనాం ట్రస్టుకు చెందిన భూముల్ని లీజు దారుడు జాతీయ బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.100కోట్ల రుణం తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖకు దానపత్రం రాసిన భూముల్ని బ్యాంకులో తాకట్టు పెట్టిన వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు నోరు మెదకపడం లేదు. బ్యాంకు అధికారులు కూడా ఫిర్యాదు చేయకు పోవడం అనుమానాలకు తావిస్తోంది.లక్షల ఎకరాల భూములతో కోట్లాది రుపాయలు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా వాటిని సంరక్షించడం కంటే అయినకాడికి సొమ్ము చేసుకుందామనుకునే ధోరణి దేవాదాయ శాఖ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.దేవాదాయశాఖలో కమిషనర్గా ఉన్న ఎస్.సత్యనారాయణను బదిలీ చేసిన తర్వాత ఐఏఎస్ అధికారిని ఆ పోస్టులో నియమించలేదు. అదనపు కమిషనర్-2గా ఉన్న రామచంద్ర మోహన్కు ఇన్చార్జి కమిషనర్గా బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రధాన దేవాలయమైన కనకదుర్గ ఆలయానికి కూడా ఆయనే ఇన్చార్జి ఈవోగా ఉన్నారు.దేవాదాయ శాఖలో 11 ఆర్జేసీ పోస్టులున్నాయి. డైరెక్టుగా డిప్యూటీ కమిషనర్ల నియామకం చేపట్టి, అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తే.. తర్వాత రెండేళ్లకు వాళ్లకు ఆర్జేసీగా పదోన్నతులు లభిస్తాయి. ప్రస్తుతం దేవాదాయ శాఖలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి, త్రినాథ్రావు, చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే రెగ్యులర్ ఆర్జేసీలు.రీజినల్ జాయింట్ కమిషనర్లలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి ఈ ఏడాది, త్రినాథ్రావు, ఏడీసీ చంద్రకుమార్ వచ్చే జనవరిలో పదవీవిరమణ చేస్తారు. మిగిలిన ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్ పై గతంలో ఏసీబీ దాడులు జరిగాయి.విశాఖపట్నంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున క్యూలైన్ పై గోడ కూలి ఏడుగురు మృతి చెందడానికి గల కారణాలపై విచారణ జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది.దుర్ఘటన అనంతరం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.300 దర్శన మార్గం ప్రవేశ ద్వారం నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో బస్టాప్ సమీపంలోని కొండపై గోడ కూలింది.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) ఆకే రవికృష్ణ, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్) ఎం.వెంకటేశ్వర్రావు సభ్యులుగా ఉంటారు.ఈ ఉత్తర్వులు జారీ చేసిన 72 గంటల్లోగా కమిటీ తన ప్రాథమిక నివేదికను సమర్పించాలని, 30 రోజుల్లోగా పరిశోధనలు, సిఫార్సులతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడేందుకు అవకాశం ఉందన్నారు. ఇవాళ తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా బోట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీగా

## రాజధాని అమరావతి

-మొదటిపేజీ తరువాయి

మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న(శుక్రవారం) పర్యటించారు. ప్రధానిమోదీ పర్యాటన ఆసక్తికరంగా సాగింది. అమరావతి సభ వేదిక నుంచి ఏపీలో రూ. 58 వేల కోట్ల పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. ఏపీలో పలు ప్రాజెక్టలకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి సభకు ఏపీలోని వివిధ జిల్లాల నుంచి రైతులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. అమరావతి సభ కోసం ఏపీ ప్రభుత్వం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లాల నుంచి ప్రజలను తీసుకురావడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రేషన్‌కార్డుదారులకు నో చింత

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను

## తయారు చేయాలనేది సీఎం ఆలోచన

**విజయవాడ:** అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “ సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం” అని పార్థసారథి తెలిపారు.

## చంద్రబాబూ..

## రైతుల గోడు వినిపించడం లేదా?

-మొదటిపేజీ తరువాయి

పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?.

**రైతుల ఆందోళనపై వైఎస్ జగన్ ట్వీట్**

ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను’ అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ఇక చకచకా అమరావతి పనులు

విజయవాడ : ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి?మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పాడ్డాయి.కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు.వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా?కేంద్రంలో మోదీ సర్కార్ ఉండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని?చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది.

# సజావుగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు.




-: పరీక్షా కేంద్రాలలో అందుబాటు లో అత్యవసర వైద్య సేవలు ఏర్పాట్లు.

- : శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 03 :** ఏపీపీఎస్సీ-గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. శనివారంఅనంతపురం ససప రోడ్డు లోని రుద్రంపేట నందుగల శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. APPSC గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లాలో 02 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతున్న దని అందులో ఈరోజు జరిగిన పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రంలో మరియు శ్రీ బాలాజీ పీజీ కాలేజీ లలో 594 విద్యార్థులకు గాను 389మంది హాజరు కావడం జరిగిందని, 205 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. వేసవి కాలం ను దృష్టి ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతి తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందు బాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, అనంతపురం రూరల్ తాసిల్దార్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

- జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

**అంకుశం ప్రతినిధి నంద్యాల, మే 03:** ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, FAQ నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.



## రాహుల్ గాంధీ వత్తిడి వల్లే కలగలన పై ప్రభుత్వం దిగివచ్చింది-రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే03:** దేశంలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు స్పందించారు. ఇది లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వత్తిడి వల్లే ప్రభుత్వం దిగివచ్చి ప్రకటన విడుదల చేసినట్లు కామన తెలిపారు. దాదాపు గా ప్రతి నిత్యం రాహుల్ గాంధీ కులగణన పై పోరాడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రం లక్ష్యపెట్టకపోవడం తో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రంలలో తెలంగాణ, కర్ణాటక లలో కులగణన చేపట్టడం తో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. దీంతో జనగణన తో పాటు కులగణ న చేపడతామని ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆఖరు నాటికి దేశం లోని కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన చేస్తున్నట్లు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియ జేయాలని కామన ప్రశ్నించారు. దేశం లో ఏయే కులాలు ఎంత మంది ఉన్నారో ఈ లెక్కల ద్వారా తెలుస్తాయనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశ ప్రజల భవిష్యతు ఆలోచన చేస్తుందన్నారు.

## ఏడీసీసీ బ్యాంకు అన్ని వర్గాలకు చేయూతనివ్వాలి

నూతన ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వక భేటి





**అంకుశం న్యూస్ అనంతపురం మే 3:** అనంతపురం జిల్లాఏడీసీసీ బ్యాంక్ అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ముందుకు తీసుకెళ్లాలని నూతన ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తాజాగా ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ గా నియమితులైన కేశవరెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని నివాసంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. కేశవరెడ్డి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సునీత ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బ్యాంక్ అభివృద్ధికి అందరి సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. ఇప్పుడు ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ గా ఉన్నారని.. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు మీకు ఎప్పటికీ ఉంటాయని ఆమె అన్నారు...

## టిడిపి మూకలు దాడికి పాల్పడిన ఘటనపై జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 03:** దాడి ఘటన పై ఎస్పీ కి ఫిర్యాదు అందజేసిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈకార్యక్రమంలో కాకినాడ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) అధ్యక్షులు దాడిశెట్టి రాజా , తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ , పిఠాపురం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) ఇన్చార్జ్ వంగా గీతా , రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా , సంపర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అద్దంకి ముక్తేశ్వరరావు , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి. దాడిని ఖండించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నేతలు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు వెల్లడించిన నాయకులు.

## 4 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 3:** ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 4 నుండి ప్రారంభం అవుతాయని ఆలయం ఆడ్ హాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ శనివారం సాయంత్రం తెలిపారు. ఈ వేడుకలు లో రథోత్సవం మే 10 వతేది జరుగుతుందని ఈ వేడుకలు లో ధర్మవరం ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు పకడ్బందీగా చేపట్టాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




**అంకుశం న్యూస్ అనంతపురం, మే 03 :** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాలలోగర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసి & పీఎన్డిటి యాక్ట్ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) మరియు ఏఆర్టి సరోగసి యాక్ట్ కి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం కింద ఫిర్యాదుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ కి సంబంధించిన పోస్టర్లను తయారు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ కి ఎన్ని ఫోన్ కాల్స్ వచ్చాయి అనేదానిపై నివేదిక ఇవ్వాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీకి సంబంధించి మండల, గ్రామ వారీగా నివేదికలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని బాలికల కళాశాలల వద్ద బీట్ పాయింట్ ఏర్పాటు చేసుకొని గస్తీ చేసే పోలీసు వారు తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ టీనేజ్ ప్రెగ్నెన్సీ నమోదయిందో అక్కడ హెల్త్, ఐసిడిఎస్ అధికారులు ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయించాలన్నారు. కర్ణాటకలో చిత్రదుర్గ, బళ్ళారి, చెల్లికెర తదితర ప్రాంతాల్లో డెకాయ్ ఆపరేషన్లు చేయాలని, హెల్త్ ఎడ్యుకేటర్లు, ఎన్జీవోలు, పోలీస్ వారు అక్కడ దళారులను గుర్తించి లింగ నిర్ధారణ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బాలికల కళాశాలల్లో లింగ నిర్ధారణ నేరం అనే పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. టీనేజ్ వయసులో పెళ్లి కన్నా ముందు ప్రెగ్నెంట్ అయితే కేసు నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్లు గట్టిగా పని చేయాలని, పనిచేయడంలో అడ్డంకి పెడితే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇబ్బంది పెట్టే వారి గురించిన వివరాలను మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించనా అట్టివారిపై కూడా చర్యలు తప్పవన్నారు. యుక్త వయసులో వచ్చే ప్రెగ్నెన్సీని అరికట్టేందుకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు హెల్త్ ఎడ్యుకేటర్లు, పోలీసు వారు అవసరమైన సంపూర్ణ సహకారం అందించాలన్నారు.

- ఈ సమావేశంలో 1వ ఎడిజె సత్యవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, డాక్టర్ పార్వతి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.దుర్గేష్, రెడ్స్ భానుజ, డీఎస్పి మహబూబ్ భాష, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఆశారాణి, జిల్లాలోని హెల్త్ ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## యువత కు ఉపాధి చేనేత జాకార్డు రిపేరి విధానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 3:** ధర్మవరం చేనేత రంగంలో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. యువత కు ఉపాధి కల్పించే ఈ వృత్తి తనకేంతో ఇష్టం అని ధర్మవరం కొత్త పేట కు చెందిన మిద్దె మల్లికార్జున పేర్కొన్నారు.ప్రస్తుతం యువత ఉపాధి లో భాగంగా ఇలాంటి వృత్తి ని ఎంచుకోవడం మంచిదని ఆయన అంటారు. చేనేత రంగంలో జాకార్డు మిషన్ తో పట్టు చీరలు తయారీ మగ్గం లో ప్రధాన పాత్ర వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి యువత కు మరింత ప్రోత్సాహం అందిస్తే ఇంకా బాగుంటుందని మిద్దె మల్లికార్జున ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 5 రోజులు భిన్న వాతావరణం

- కొన్ని ప్రాంతాల్లో తీవ్ర ఎండ.. మరికొన్ని చోట్ల వర్షాలు పడే అవకాశం



**(అంకుశం, అమరావతి, మే 3):** రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఆదివారం నుంచి బుధవారం వరకు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. సోమవారం, మంగళవారాల్లో రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. బలమైన ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల పునఃప్రారంభానికి ఏర్పాట్లు!



**అంకుశం న్యూస్ ధర్మవరం, మే 3:** ధర్మవరం పట్టణంలోని 8వ వార్డులో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల తిరిగి విద్యార్థుల కిలకిలలతో నిండే దిశగా అడుగులు వేస్తోంది. ఈ పాఠశాల స్థితిగతుల గురించి తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తక్షణమే స్పందిస్తూ పాఠశాల పునఃప్రారంభానికి అవసరమైన చర్యలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల భవనం యొక్క మరమ్మతులు, శుభ్రతా పనులు, గోడల రంగులు, విద్యుత్ మరియు నీటి సదుపాయాలు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయి. శనివారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా పాఠశాలను సందర్శించి, జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ పాఠశాలపై మంత్రి గారి ప్రత్యేక దృష్టి వహించడం వల్లే ఈ పునరుద్ధరణ సాధ్యమవుతోంది. త్వరలోనే పిల్లల విద్యకు ఇది కేంద్రబిందువుగా మారనుంది అని అన్నారు.

# సప్తవర్ణ శోభితం శ్రీ కోదండరాముని పుష్పయాగం





**అంకుశం న్యూస్ తిరుపతి మే 3:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శనివారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఆలయంలోని ఊంజల మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలు, ఆరు రకాల ఆకులు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో పుష్పయాగం చేపట్టారు. మొదటగా అర్చకులు 108 సార్లు విష్ణుగాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడు అనే దేవున్ని ప్రసన్నం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల ప్రకృతిమాత పులకించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా స్వామివారు కరుణిస్తారని నమ్మకం. బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు. పుష్పయాగం అనంతరం రాత్రి 7 నుంచి శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.


ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శ్రీమతి బి. నాగరత్న, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేఎస్ఎన్ కళాశాలలో

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో 4 రోజుల్లోనే పరిష్కారం





**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 03 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో కేఎస్ఎన్ కళాశాలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే దృష్టికి సమస్య వచ్చిన వెంటనే మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. కేవలం 4 రోజుల్లోనే పైప్ లైన్ వేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించారు. కేఎస్ఎన్ కళాశాలలో విద్యార్థినిలను ఎలుకుల కరిచిన సంఘటన నేపథ్యంలో ఎమ్మెల్యే గత సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ పరిస్థితులన్నీ చూసి సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో తమకు వసతి గృహంలో తాగునీటి సమస్య ఉందని విద్యార్థినులు చెప్పారు. నీరు సరిగా రాక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి నీటి సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. దీంతో వెంటనే మున్సిపల్ అధికారులు కళాశాలలోని వసతి గృహానికి రెండు ఇంచుల పైప్ లైన్ వేశారు. ఇప్పుడు విద్యార్థినులకు తగినంత నీరు సరఫరా అవుతోంది. ఎమ్మెల్యే దృష్టికి సమస్య వెళ్లిన వెంటనే ఇంత వేగంగా స్పందించడంపై విద్యార్థినిలు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో ఇంకా ఏవైనా మౌళిక వసతులు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి కళాశాలలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు మంచి మనసున్న నాయకుడు






- పేదలు కష్టాల్లో ఉన్నారంటే వెంటనే స్పందిస్తారు
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 54మందికి 53లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అంకుశం న్యూస్ అనంతపురం మే 3:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి మనసున్న వ్యక్తి అని.. పేదలు కష్టాల్లో ఉంటే వెంటనే స్పందిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 54మంది లబ్ధిదారులకు 53లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా మంది ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఎవరికి ఇలాంటి ఇబ్బంది ఉన్నా.. వెంటనే అందుకు సంబంధించిన బిల్స్ తీసుకుని వస్తే వారికి సాయం అందేలా చూస్తున్నామన్నారు. ఈ విషయంలో ఎంతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారన్నారు. అర్డీటీ సంస్థ నిధుల విషయం పై రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసినప్పుడు.. హైదరాబాద్ లో వైద్యం పొందుచున్న ఒక బాధితురాలి గురించి వివరించామన్నారు. ఆయన వెంటనే వారికి ఎల్ఓసీ కింద 6లక్షల రూపాయలు చెక్కును మంజూరు చేశారన్నారు. ఇలా ఎన్నో సందర్భాల్లో ముఖ్యమంత్రి ఖర్చు చూడకుండా స్పందిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు పార్టీ నాయకుల సమావేశంలో సభ్యత్వ నమోదు కార్డుల అంశం గురించి చర్చించారు.ఇప్పటికే నియోజకవర్గంలో 80వేల సభ్యత్వ కార్డులు వచ్చాయని.. వీటి పంపిణీలో మనమే ముందు వరుసలో ఉన్నామన్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల కార్డుల పంపిణీ సరిగా జరగడం లేదన్నారు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. సభ్యత్వ కార్డులు అందేలా చూడాలన్నారు. ఇటీవల ఒక కార్యకర్త మరణిస్తే.. టీడీపీ సభ్యత్వ కార్డు ద్వారా 5లక్షల సాయం అందిందన్నారు. ఇలా ఎంతో మందికి ఉపయోగపడేలా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు....

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన 33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతు న్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలెప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందు కోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడు తున్నారు. తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుం ది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవు తుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్బయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయి న తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

## విజయవాడ దుర్గా మాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 03: విజయవాడ ఇంద్రాకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారిని దర్శించుకుని, వేదపండితుల ఆశీర్వచనం పొందిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## దేశంలోనే మొట్టమొదట ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

- ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్‌లో క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో ఎంవోయూ
- పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న మంత్రి దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి




**(అంకుశం, అమరావతి, మే 3):** దేశంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్-2025లో ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలి సారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్) సమ్మిట్ %-%2025 లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు.ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో%-%ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సష్టి, నైపుణ్య అభివద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు, క్రియేటర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో చైర్మన్ నోవాక్వార్క్ లు ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్ ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు..పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది. వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 5%-%6 ఏళ్లల్లో రూ. 8,000 %-% 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీలు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు మరియు గ్లోబల్ సినిమా కో%-%ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేందుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్ కు పాటుపడుతున్నామన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి , ప్రపంచ సజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు , ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్ మాట్లాడుతూ క్రియేటర్‌ల్యాండ్ అనేది ఒక గమ్యస్థానం మాత్రమే కాదు, ఇది ఒక సజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారా తాము వినోదం, విద్య మరియు ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభవాల నుండి ఏఐ నేతత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్‌ల్యాండ్ సాంకేతికతను సంస్కతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మౌలిక సదుపాయాలు మరియు ఐపీ సష్టి యొక్క ప్రపంచ పటంలో ఉంచే దిశగా ఇది మా సమిష్టి అడుగు అన్నారు. ప్రపంచ కంటెంట్ పవర్‌హౌస్‌గా మారే దిశగా భారతదేశం ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. సాంకేతికత, సజనాత్మకత , మౌలిక సదుపాయాలను సమగ్రపరచడం ద్వారా వినోద మౌలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్ని నిలిపేందుకు ఇది ఒక అడుగు అన్నారు. భారతదేశాన్ని డిజిటల్ సజనాత్మకత, ఉపాధి మరియు సాంస్కతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనే తమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.